క్లుప్తంగా

భక్తులు భారీగా.. సౌకర్యాలు అంతంతే..!

- తీర్థాల ఆలయ సమీపంలో దుకాణాల ఏర్పాటు
- ఇబ్బందులు పడ్డ భక్తులు
- ప్రత్యేక దర్శనం టికెట్ల భక్తులకు తప్పని తిప్పలు



ఆలయానికి సమీపంలో ఏర్పాటు చేసిన దుకాణాలు

ఖమ్మంరూరల్: ఆలయ పరిసరాలను దుకాణాలకు కేటాయించడంతో కనీసం భక్తులు నిలబడేందుకు కూడా స్థలం లేక భక్తులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. అధికారుల తీరుతో రూ.200 టికెట్లు తీసుకున్న భక్తులకు ఇబ్బందులు తప్పలేదు. తీర్థాలలోని సంగమేశ్వరస్వామిని దర్శించుకునేందుకు ప్రతీ ఏడు తొలి రోజు సుమారు లక్షన్నర మంది వచ్చే భక్తులు ఈసారి కాస్త తగ్గారు. అయినా భక్తులకు సరైన సౌకర్యాలు కల్పించడంలో అధికారులు పూర్తిగా విఫలమయ్యారు. మూడు రోజులు జరిగే జాతరకు ఉమ్మడి ఖమ్మం, వరంగల్, నల్గొండ జిల్లాల నుంచి మొదటి రోజు శనివారం దాదాపు లక్ష మంది వరకు భక్తులు తరలి వచ్చినట్లు అధికారులు తెలిపారు. కానీ, ఆలయ అధికారులు భక్తుల సౌకర్యాన్ని ఏమాత్రం పట్టించుకోకుండా ఆలయానికి అతి సమీపంలోనే దుకాణాలు ఏర్పాటు చేయించడంతో అటు స్వామి దర్శించుకొనేందుకు వెళ్లే మార్గం ఇరుకుగా మారి, ఇటు స్నాన ఘట్టాలకు కూడా వెళ్లడం కష్టతరంగా మారింది స్వామిని దర్శించుకోవడానికి అష్టకష్టాలు పడ్డారు. కనీసం నీడ కోసం టెంట్లు కూడా ఏర్పాటు చేయలేదు. టాయిలెట్ల సౌకర్యం లేక మహిళా భక్తులు తీవ్రంగా ఇబ్బంది పడ్డారు. కేవలం ఆదాయం తప్ప భక్తుల మనోభావాలను అధికారులు పట్టించుకోవంలేదని, అధికారులకు టికెట్లు అమ్మడంలో ఉన్న శ్రద్ధ అదే రీతిలో భక్తులకు సౌకర్యాలు కల్పించడంలో, స్వామి దర్శనం కల్పించడంలో లేకపోవడంతో భక్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

అలరించిన చిన్నారుల నృత్య ప్రదర్శన..



నృత్యం చేస్తున్న చిన్నారులు

ఖమ్మంమయూరిసెంటర్: మహా శివరాత్రి సందర్భంగా కూసుమంచి మండల కేంద్రంలోని గణపేశ్వర స్వామి ఆలయంలో స్వామి వారి కల్యాణ వేడుకల్లో ఖమ్మం నగరానికి చెందిన చిన్నారులు తమ నృత్యప్రదర్శనతో భక్తులను, వీక్షకులను ఆకట్టుకున్నారు. ఖమ్మంలోని అభినయ రుద్ర నాట్యాలయం చిన్నారులు నయోనిక, మోక్షశ్రీ, త్రిషిక, వైశాలి, రేస్మిత, కమలిక, సోహిత శ్రేయక్షు స్వామివారి సన్నిధానంలో భరతనాట్యం నృత్యాలను ప్రదర్శించారు. వీరు హరిగిరి నందిని, చంద్ర చౌడా, పుష్పాంజలి, రామా కళ్యాణం, హరి నారాయణ కొత్వం, ఓం శంభో గీతాలకు అద్భుత నృత్యాలను ప్రదర్శించి భక్తులకు పరవశింపజేశారు.

నగరంలో సినిమాలు

తిరుమల	సార్
వినోద	వినరో భాగ్యము విష్ణుకథ
సాయిరాం	ఆన్ట్ మ్యాన్ (తెలుగు)
ఆదిత్య	ఆన్ట్ మ్యాన్(ఇంగ్లిష్)
శ్రీనివాస	వాల్తేరు వీరయ్య
సుందర్	అమిఘోస్

- ఖమ్మం గాంధీచౌక్

ఖమ్మం రైతుబజార్, సమీకృత మార్కెట్

కూరగాయలు కేజీ ధర (రూ.ల్లో)		ఆకుకూరల కట్టలు (రూ.ల్లో)	
టమాట	24	బచ్చలికూర	2
వంకాయ	20		10
బెండకాయ	60	పాలకూర	3
పచ్చిమిర్చి	22		20
కాకర	30	చుక్కకూర	2
బోడ కాకర	80		10
బీర	50	తోటకూర	2
దొండ	26		10
పొట్లకాయ	30	గోంగూర	2
చిక్కుడు	46		10
గోరుచిక్కుడు	46	మెంతికూర	5
క్యాబేజీ	14		20
క్యాలీఫ్లవర్	25	కొత్తిమీర	1
ఆలుగడ్డ	18		20
చామగడ్డ	64	పుదీన	1
క్యారెట్	18		20
క్యాప్సికం	40	-ఖమ్మం వ్యవసాయం	



ఖమ్మంఅర్బన్: శివపార్వతుల కళ్యాణోత్సవం నిర్వహిస్తున్న అర్చకులు



కూసుమంచి: గణపేశ్వరాలయంలో పాలాభిషేకం చేస్తున్న అర్చకులు



తిరుమలాయపాలెం: సుబ్లేడు శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయంలో భక్తుల పూజలు



ఖమ్మంగాంధీచౌక్: 42వ డివిజన్ నిజాంపేట ఆలయంలో పూజలు చేస్తున్న భక్తులు



ఖమ్మంగాంధీచౌక్: నంది విగ్రహం వద్ద భక్తుల పూజలు

సర్వం శివమయం..



సుగ్గల వారి తోట శివాలయంలో విశ్వేశ్వరుని కల్యాణం



సుగ్గల వారి తోట శివాలయంలో మేయర్ నీరజ దంపతులను సత్కరిస్తున్న ఈవో సర్వంపోహరావు



తిరుమలాయపాలెం: పిండిప్రోలు కాశీవిశ్వేశ్వరస్వామి ఆలయంలో అభిషేకాలు నిర్వహిస్తున్న భక్తులు



రఘునాథపాలెం: వి.వెంకటాయపాలెంలోని శివాలయంలో భక్తుల పూజలు



కామేపల్లిలోని శ్రీబాల త్రిపుర సుందరి ఇష్టకామేశ్వరిస్వామి దేవాలయంలో..





తీర్థాల సంఘమేశ్వరాలయ ప్రాంగణంలో భక్తుల రద్దీ



మహాశివరాత్రి పర్వదినాన శివనామస్మరణతో జిల్లాలోని శివాలయాలు మారుమోగాయి. శనివారం తెల్లవారు జామునుంచే ఆలయాల్లో ప్రత్యేక పూజలు మొదలయ్యాయి. పూజలో పాల్గొనేందుకు భక్తులు అధిక సంఖ్యలో తరలిరావడంతో ఆలయాలన్నీ కిక్కిరిసిపోయాయి. శివరాత్రి జాతర్లకు వివిధ ప్రాంతాల నుంచి ద్విచక్ర వాహనాలు, బస్సులు, ఆటోలు, ట్రాక్టర్లు, కార్లలో భక్తులు తండోపతండాలుగా తరలివచ్చి పుణ్యస్నానాలు ఆచరించి మొక్కులు తీర్చుకున్నారు. స్వామి వారి కల్యాణ మహోత్సవాలను తిలకించి పునీతులయ్యారు. కాగా, పోలీస్ శాఖ ఆధ్వర్యంలో పటిష్ట బందోబస్తు నిర్వహించగా.. భక్తుల సౌకర్యార్థం ఆలయ నిర్వాహకులు మౌలిక సదుపాయాలు కల్పించారు. అంతేకాక పలు స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో భక్తులకు పులిహోరా, మజ్జిగ, మంచినీటి సదుపాయం వంటి సేవా కార్యక్రమాలు చేపట్టారు. అధికారులు, వివిధ పార్టీల నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. భక్తుల రాకతో ఆలయాలన్నీ కిటకిటలాడాయి.

– సాక్షి నెట్‌వర్క్

- కిక్కిరిసిన శివాలయాలు
- పుణ్యస్నానాలు ఆచరించి మొక్కులు తీర్చుకున్న భక్తులు
- అంతటా శివనామస్మరణమే..
- పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసిన పోలీసు యంత్రాంగం



ఖమ్మంగాంధీచౌక్: శ్రీగుంటుమల్లేశ్వరస్వామి ఆలయం వద్ద బారులుదీరిన భక్తులు



కూసుమంచి: గణపేశ్వరాలయ ప్రాంగణంలో భక్తుల రద్దీ



ఖమ్మంగాంధీచౌక్: ధ్వజ స్తంభం వద్ద పూజలు చేస్తున్న భక్తులు



చెట్ల కింద సేదదీరుతున్న భక్తులు



నేలకొండపల్లి: కల్యాణాన్ని తిలకిస్తున్న టీపీసీసీ సభ్యుడు రాయల నాగేశ్వరరావు



నేలకొండపల్లి: భక్తులకు పులిహోర పంపిణీ చేస్తున్న యూత్ సభ్యులు



తీర్థాల సంగమేశ్వర దేవాలయం ఎదుట పుణ్య స్నానాలు ఆచరిస్తున్న భక్తులు



తీర్థాల వద్ద వాహనాల పార్కింగ్ ఇలా..

రానున్నది బీజేపీ ప్రభుత్వమే..

తిరుమలాయపాలెం: తెలంగాణలో రానున్న ఎన్నికల్లో అధికారంలోకి వచ్చేది బీజేపీ ప్రభుత్వమేనని బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు కొండపల్లి శ్రీధర్‌రెడ్డి అన్నారు. శనివారం రాత్రి మండలంలోని కాకరవాయి గ్రామంలో నిర్వహించిన ప్రజాగోస బీజేపీ భరోసా యాత్ర కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. అమరుల త్యాగాలతో ఏర్పడ్డ తెలంగాణ కల్వకుంట్ల కుటుంబపాలయిందని ఆరోపించారు. ముఖ్యమంత్రి కేసీఆర్‌లా ప్రధాని నరేంద్ర మోదీకి ఫాంహౌజ్‌లు, వేల కోట్ల రూపాయలు లేవని, ప్రజా సంక్షేమం కోసం పనిచేస్తున్నారని అన్నారు. ఎన్నికల సందర్భంగా ఇచ్చిన ఏ ఒక్క హామీ అమలు చేయలేద,ని ఈ ఎన్నికల్లో బీఆర్‌ఎస్ పార్టీకి తగిన గుణపాఠం చెప్పి బీజేపీని అధికారంలోకి తెచ్చేందుకు ప్రజలు చూస్తున్నారని చెప్పారు.



కాకరవాయిలో మాట్లాడుతున్న కొండపల్లి శ్రీధర్‌రెడ్డి

ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు తక్కెళ్లపల్లి నరేందర్‌రావు, జిల్లా ఉపాధ్యక్షులు గుండా శ్రీనివాసరెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ మేక సంతోష్‌రెడ్డి మండల అధ్యక్ష, కార్యదర్శులు బొడ్డుపల్లి ప్రసాద్, నల్లగట్టు శ్రీనివాస్ నాయకులు ఉపేందర్, గుండా గోవర్ధన్, మహేష్ పాల్గొన్నారు.

షర్మిల పాదయాత్రను విజయవంతం చేయండి

తిరుమలాయపాలెం: వైఎస్సార్‌టీపీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల చేపట్టిన పాదయాత్ర మండలంలోని ఇస్లావత్‌తండాలోకి సోమవారం ప్రవేశిస్తుందని షర్మిల క్యాంపు కార్యాలయ ఇన్‌చార్జ్ నంద్యాల రవీందర్‌రెడ్డి తెలిపారు. ఈమేరకు సోమవారం ఇస్లావత్‌తండా, సుబ్లేడు 21న మేడిదపల్లి, కుక్కల తండా, మేకలతండా, కొత్తతండా, చంద్రుతండా, మద్రితండా, చింతలతండా, లకావత్‌తండా, పాతర్లపాడు, జల్లెపల్లి, హైదర్‌సాయిపేట, 22న అజ్మీరా తండా, తిప్పారెడ్డిగూడెం, కేశ్వాపురం, పిండిప్రోలు, పాపాయిగూడెం, తెట్టెలపాడు, గోపాలపురం, ఎర్రగడ్డ గ్రామాల్లో యాత్ర నిర్వహించాక 23వ తేదీన ఖమ్మం రూరల్ మండలం కొండాపురంలోకి ప్రవేశిస్తుందని పేర్కొన్నారు. యాత్రలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, వైఎస్సార్ అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

పెదతండాలో డంపింగ్‌యార్డు నిర్మాణం ఎప్పుడో?

ఖమ్మంరూరల్: మేజర్ పంచాయతీ పెదతండాలో డంపింగ్ యార్డు లేకపోవడంతో పంచాయతీలో పేరుకుపోయిన చెత్తను వేరే గ్రామ పంచాయతీలైన తెల్దారుపల్లి, పల్లెగూడెం డంపింగ్ యార్డులకు తరలిస్తున్నారు. ప్రభుత్వం ప్రతీ గ్రామపంచాయతీకి డంపింగ్ యార్డు నిర్మాణం చేపట్టాల్సి ఉంది. కానీ, ఇక్కడ జనాభా రీత్యా ఎక్కువగా ఉండటం, ఖమ్మం నగరానికి ఆనుకుని ఉండటంతో యార్డు నిర్మాణానికి ప్రభుత్వ స్థలం అందుబాటులో లేకపోవడంతో నిర్మాణం చేపట్టలేదు. దీంతో పంచాయతీలో సేకరించిన చెత్తను అయిదారు కిలోమీటర్ల దూరంలో ఉన్న తెల్దారుపల్లి, పల్లెగూడెం యార్డులకు పంచాయతీ సిబ్బంది తరలిస్తున్నారు. స్థలం కోసం సర్వే చేసిన అధికారులు పోలేపల్లి పరిధిలోని కేంద్రియ విద్యాలయం సమీపంలో ఎకరం స్థలాన్ని గుర్తించారు. కానీ, యార్డు నిర్మాణం మాత్రం ఇంతవరకు జరగలేదు. ఈ విషయమై కార్యదర్శి రామకృష్ణను వివరణ కోరగా త్వరలో ఇక్కడ డంపింగ్‌యార్డు నిర్మాణం పనులు చేపట్టనున్నట్లు తెలిపారు.



పల్లెగూడెం డంపింగ్ యార్డులో పోసిన చెత్త

నేడు నెలనెలా వెన్నెల

ఖమ్మంగాంధీచౌక్: నెలనెలా వెన్నెల ఆధ్వర్యాన 67వ అభ్యుదయ సాంస్కృతిక కదంబాన్ని ఆదివారం నిర్వహిస్తున్నట్లు ఏర్పాటు చేసినట్లు అమరజీవి అన్నాబత్తుల రవీంద్రనాథ్ కళా సాంస్కృతిక సంస్థ(ఆర్క్స్) అధ్యక్ష, కార్యదర్శులు మోటమర్రి జగన్మోహన్‌రావు, ఏఎస్.కుమార్ తెలిపారు. ఖమ్మం భక్త రామదాసు కళాక్షేత్రంలో ఆదివారం సాయంత్రం కేఏల్.నరిరరావు రచించి, నిభానుపూడి సుబ్బరాజు దర్శకత్వం వహించిన 'తొలకరి 'నాటికను మధిర సుమిత్ర యూత్ అసోసియేషన్ బాధ్యులు ప్రదర్శిస్తారని పేర్కొన్నారు. కళాకారులు, కళాభిమానులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి కార్యక్రమాన్ని విజయంతం చేయాలని కోరారు.

వైఎస్సార్ విగ్రహాల ఏర్పాటుకు భూమి పూజ



కొబ్బరికాయ కొడుతున్న దృశ్యం

కూసుమంచి: మండలంలో ఈ నెల 26 నుంచి వైఎస్సార్‌టీపీ అధినేత్రి షర్మిల పాదయాత్ర కొనసాగనుండగా.. ఆయా గ్రామాల్లో దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహాలను ఏర్పాటు చేయాలని పార్టీ శ్రేణులు పూనుకున్నారు. ఈమేరకు శనివారం జీళ్లచెరువు, తుమ్మలతండ, గోరీలపాడుతండా, మల్లేపల్లి గ్రామాల్లో పార్టీ రాష్ట్ర నాయకుడు నీలం రమేష్, మండల అధ్యక్షుడు వైవీడీ రెడ్డి ఆధ్వర్యంలో నాయకులు భూమి పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల ప్రధాన కార్యదర్శి బాణోత్ ఉపేందర్, కిషోర్, నాగుల్‌నాయక్, రమేష్, రాఘవ, తెలగమళ్ల కాశయ్య, బొల్లెద్దు వీరభద్రం తదితరులు పాల్గొన్నారు.

ఆదరణ చూసి ఓర్వలేకే ఫ్లెక్సీల చించివేత

నేలకొండపల్లి: పాలేరు నియోజకవర్గంలో టీపీసీసీ సభ్యుడు రాయల నాగేశ్వరరావుకు వస్తున్న ఆదరణ చూసి తట్టుకోలేకే ఫ్లెక్సీలు చించివేస్తున్నారని కాంగ్రెస్ పాలేరు నియోజకవర్గ సేవాదళ్ పాలేరు కన్వీనర్ బచ్చలకూరి నాగరాజు, యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి జెర్రిపోతుల అంజినిలు ఆరోపించారు. మండల కేంద్రంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడారు. శివరాత్రి సందర్భంగా మండల కేంద్రంలోని దేవాలయాల వద్ద ఏర్పాటు చేసిన రాయల నాగేశ్వరరావు ఫ్లెక్సీలను చించివేయటం సిగ్గుచేటు అన్నారు. ఫ్లెక్సీలు చించివేసే సంస్కృతి మానకపోతే తగిన బుద్ధి చెబుతామని హెచ్చరించారు. ఈ విలేకర్ల సమావేశంలో నాయకులు జెర్రిపోతుల సత్యనారాయణ, పగిడికత్తుల సుదర్శన్, సంతోష్, యడవల్లి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

అటెన్షన్ ప్లీజ్

పేరుకే పొట్టిశ్రీరాములు చౌరస్తా..!



నేలకొండపల్లి పొట్టి శ్రీరాములు చౌరస్తా



పంచాయతీ కార్యాలయంలో పక్కన పడేసిన పొట్టిశ్రీరాములు విగ్రహం

మండల కేంద్రంలోని ప్రధాన చౌరస్తాలో ఒకటిగా పేరు పొందినది పొట్టి శ్రీరాములు చౌరస్తా. కానీ రెండేళ్ల క్రితం రోడ్డు విస్తరణ పనుల్లో భాగంగా అక్కడ ఉన్న పొట్టి శ్రీరాములు విగ్రహాన్ని తొలిగించి నేలకొండపల్లి పంచాయతీ కార్యాలయానికి తరలించి అక్కడ ఓ మూలన పడేశారు. తొలగించిన విగ్రహాన్ని మరల ఏర్పాటు చేస్తామని అధికారులు చెప్పారు.. కానీ నేటికి అక్కడ ఏర్పాటు చేయకుండా తమకేమి పట్టనట్టు వ్యవహరిస్తున్నారు. ప్రస్తుతం కొత్త కూడలి రూపుదిద్దుకోవటంతో పాటు అక్కడ విగ్రహం ఏర్పాటు చేసేందుకు వీలు లేకుండా నిర్మాణం చేపట్టారు. ఇప్పటికైనా తొలిగించిన విగ్రహాన్ని అదే సర్కిల్‌లో ఏర్పాటు చేసి చౌరస్తా పేరును నిలబెట్టాలని పలువురు కోరుతున్నారు.

– నేలకొండపల్లి

ప్రశ్నించాల్సిన అధికారి : దేవేందర్, ఆర్‌అండ్‌బీ జేఈ
సెల్ నంబర్ : 97019 13939